# సంఘము


రామం పోయాడనగానే అతను నిశ్చేష్టుడయ్యాడు!

ఇది నిజమా...తన రామం చనిపోయాడా...! ఇంకా ఎంతలేదన్నా ఎనభై ఏళ్ళు బ్రతకవలసిన రామం కాలవాహినీ గర్భంలో కలిసిపోయాడా?...ఇంక తన రాముం...తన ప్రాణ సమానుడు...రామం....తనకు రాడూ...! అవును. ఇక రాడు. అతనికీ పాడులోకానికి గల సంబంధం వదిలిపోయింది నేటితో! ఏ స్వర్గలోకములో వున్నాడో అతనిప్పుడు.

'అయినా చనిపోయింది తన రామం కాదేమో, ఈ లోకములో ఎందరు రామాలు లేరు. చనిపోయింది తన రాముమే అని ఏమిటి'?

అతని హృదయం ఆశాకిరణం కోసము తపించినా చీకటికోణాలే అతడికి ప్రాప్తించాయి. కాలానికి ఇటువంటివి ఎన్నో చిరపరిచితాలు. జాలి అతడి హృదయానికి లేనేలేదు.

'రామం అదృష్టవంతుడే. అంత దబ్బున చనిపోవడంలో. కానీ తనపద్దెనిమిదేళ్ల పడుచుతనము,ఆశాసౌధాలు నిర్మించుకున్న తన సహధర్మచారిణిని ఏమి చేద్దామని? ఆమెకూడా అతనంతటి అదృష్టవంతురాలు కాదే! ఆ నిర్భాగ్య జీవితం ఎలా గడుస్తుంది?'



ఆత్మా ఆర్ట్సువారి "చిలకా_గోరింకా" చిత్రంలో మూడు కోతులు_మూడు నీతులు.

అంత త్వరలో చనిపోయే రామం అసలు ఎందుకు పెండ్లిచేసుకోవాలి? భావికాలం నిరాశా పూరితమనీ,... కాలం తన వైపుకే చొచ్చుకువస్తోందని అతను కలగన్నాడా!'

రెండేళ్ళ క్రితం పెళ్ళి చేసుకొనేటప్పుడు అతనిలో సహజ ఆశావాదిత్వం విజృంభించింది. తను స్థిరజీవి ననుకున్నాడు. తన కష్టసుఖాలను ఆమెతో చిరకాలం అనుభవిద్దామనుకున్నాడు. కానీ ఏం లాభం? అతనను కున్నట్టే పెళ్ళి చేసుకుని చదువు కట్టిపెట్టవలసివచ్చింది. లేకపోతే ఎన్నాళ్ళు ఇతరుల దయమీద చదవగలడు? ఉద్యోగము కోసం తిరిగి తిరిగి సంపాయించాడు గుమాస్తాగిరి. అయితే తన అభివృద్ధి కోసం తన తండ్రి చేసిన అప్పులు తీరుస్తాడా? లేక తనఖాలను వృద్ధి చేసుకుంటాడా?

ఇటువంటి కష్టాలు ఎన్నో వున్నా వాటిని నవ్వులో ఎదుర్కొంటూ, మానవత్వానికే వెన్నె తెచ్చే విధముగా వర్తించే ఆ ఆశావాది రామం జీవితములో రెండేళ్ళు గిర్రున తిరిగాయి.

లోకమూ, సంఘమూ గుర్తించలేని రామం గొప్పతనం మృత్యుదేవత గ్రహించింది. లోకములో ఇతడికి చోటు లేకపోతే తన రాజ్యంలో ఇస్తానంది. వాత్సల్య భరితమై అతడిని హృదయములోనికి తీసుకుంది.

అయితే తాను కట్టుకొన్న భార్యను ఏమి చేయదలచాడు. అలా గాలికి వదిలేస్తాడా ఆమెని .. లేక కటిక గుండె సంఘానికి ఆమెను బలిచేస్తాడా? కానీ అతడేమి చేస్తాడు? కాలగర్భములో అతనూ ఒక జీవి.

రామానికి నేను మిత్రుడిని. ఆప్తమిత్రుడిని. చెరువులో నీళ్ళుంటేనే కప్పలు చేర్తాయి. అన్న సామెత నేనూ ఆమె చుట్టాలతో బాటుస్థిరపరుస్తే ఆమె గతేమి కాను?

పద్దెనిమిదేళ్ల పరాయిపిల్లని, ముక్కూ మొహాము ఎరగని పిల్లని, పెళ్ళికాని తమ కొడుకులతో ఒంటరిగా వుంచటానికి ఏ తల్లీ తండ్రీ ఒప్పుకుంటారు? కానీ ఆ యువక హృదయానికి ఇవి ఏమీ పట్టలేదు.

సరాసరి పోయి తల్లిదండ్రులకి చెప్పాడు యిది అంతా.

'ఆ అమ్మాయి అత్తింటివారూ, పుట్టింటివారు. ఏ బుగ్గిలో కలిశారురా, నువ్వు తీసుకు రావడానికి...?' అంది తల్లి. వాళ్ళందరికీ లేనిది నీకెందుకురా? నువ్వు

రుకో. అదీగాక నీ స్నేహితుడు పోయాక మిగతా వాళ్లతో నీకేమి పని?' అన్నాడు తండ్రి.

అతడి యువక హృదయము కుమిలిపోయింది. స్నేహ ధర్మా లేవేవో ఏకరువు పెట్టాడు. ఆమెకి సహాయము చెయ్యకపోతే నేను రామూ స్నేహితుడిని ఎలా అవుతానని అడిగాడు. నేను అంత కృతఘ్నుడిగా వుండలేనన్నాడు.

కానీ అతడి ప్రేమాభిమానాలు అతడి తండ్రికి ఏమి తెలుసు. అతడే ఆ పరిస్థితిలో ఉంటే ఏమి చేసేవాడో? ఏమి చేస్తే ఎందుకు...ఇప్పుడు మనకి! కుమిలుతూ ఉన్న హృదయానికి యుక్తాయుక్త విచక్షణ నశిస్తుంది. అతడు తండ్రిని 'నీవు ఆ స్థితిలో నీ స్నేహితుల భార్యాపిల్లలకి సహాయము చెయ్యాలని చూడవా?' అని అడిగాడు.

'సంఘము నిన్నూ నన్నూ నిలవనివ్వదు నాయనా! లేని పేరు పెట్టి ప్రాణము తీస్తుంది. దానికి లొంగకపోతే బ్రతకలేము' అన్న ముసలితండ్రికి జవాబుగా, 'అంత నీచపు సంఘానికి మనలాంటి వాళ్లు లొంగకూడదు. వెధవ సంఘం కల్పించినంత మాత్రాన చెడిపోతామా...! యుక్తాయుక్త పరిజ్ఞానము లేని సంఘం ఏమైనా అంటుంది! తోటి సోదరినే అనుమానిస్తుంది. సంఘానికి కళ్ళు లేవు. గుడ్డిది' సంఘం. శస్త్ర చికిత్స చేసి దానికి కళ్లు తెప్పించాలి... ఈ విధముగా ఏవేవో అన్నాడు.

అవును. వేడి నెత్తుటి యువక హృదయము సంఘాన్ని మార్చాలనీ, బాగు చెయ్యాలనీ అనుకోవడములో వింత ఏముంది ?

కానీ సంఘములో ఎన్నాళ్ళ నుండో ఉంటున్న ముసలి గుండెకు సంఘము లోతు పాతులు తెలుసు. తాను సంఘాన్ని మార్చాలనుకోవడం కొండ మీద కోప మొచ్చిన గొర్రె కొండకి తన తల ఢీ కొట్టిన విధముగా వుంటుందని తెల్సు. అందుకనే సంఘాన్ని నిందించ వద్దనీ, ఏటికి ఎదురీదవద్దనీ కొడుక్కి చెప్పాడు.

ఏమయినా, అంతదాకా జవదాటని యువక హృదయము ఆ నాడు తండ్రి మాట జవదాటింది. ముసలి గుండె చెప్పలేక వూరుకుంది.

నాడు వచ్చిన ఆమె చుట్టాలు పక్కాలు వెళ్లిపోయిన తరువాత...ఆమె ఒంటరిగా గాలికి వదిలివేయబడిన తరువాత...అతడు ఆమె యింటికి వెళ్ళేడు.

రచన :
శ్రీ. నందివాడ దుర్గాప్రసాద్.

ఆమె దుఃఖము ఉప్పొంగింది. అతడు తన కళ్లను రుమాలుతో తుడుచుకొన్నాడు. లేకపోతే ఆమెను ఏమని ఓదారుస్తాడు ?

అప్పటికి మిగిలిన డబ్బు కాస్తా చుట్టాలు ఖర్చుచేసి వాళ్ళదారిని వెళ్ళిపోయారు. అతడికీ సంగతి క్రొత్త కాదు. లోకం పోకడ అతనికి ఇప్పటికే చాలా తెలిసింది. అతడు ఆమెని తన ఇంటికి వచ్చి ఉండమన్నాడు. 'నా స్వంత సోదరిలా చూసుకుంటానమ్మా! చనిపోయిన వాళ్లతో చనిపోలేము గదా? నీకేలోటూ ఉండదు...రా అమ్మా—' అతడి మాటలు వింటూన్న ఆమెలో ఏవేవో భావాలు కదిలాయి.

'నేను ఈ లోకంలో ఏకాకిని. చుట్టాలు నాకేసి చూడరు. నేను బ్రతికినా, చచ్చినా ఒక్కటే. రేపటి నుండి నా గతేమిటి? ముష్టేనా –' ఆమె ఆలోచనలకు అడ్డు కట్టబడింది. అంతలో అతని హృదయపూర్వ కాహ్వానం ఆమెకు సంతృప్తి కలిగించింది. 'ఇతడు నా భర్త స్నేహితుడు. నాకన్నలాంటివాడు. ఇంతకంటేమి కావాలి?' ఆమె కిది 'పడవలలో కొట్టుకుపోయిన జీవికి చెట్టు తగిలినట్లుంది.' కాని ఆమె సంఘంలో ఉంది! అది ఏమంటుందో? ఈ భయం ఆమెకు లేక



ఆత్మ ఆర్ట్సు వారి "చిలకా–గోరింకా" చిత్రంలో
రాజాగా–కృష్ణంరాజు.

పోలేదు. కానీ ఈ పరిస్థితులలో ఆమె ఏం చేస్తుంది? ఆమే కాదు ఆ పరిస్థితులలో ఎవరైనా అంతే. అందు కనే అతని ఆహ్వానాన్ని ఆమె అంగీకరించింది.

× × ×

ముసలి తండ్రి గతించడముతో అతని జీవితములో క్రొత్త అధ్యాయము ప్రారంభమయింది. అయితే, తన తండ్రి చనిపోయినప్పుడు ఇదివరకులాగ అతని దుఃఖము రాలేదు. కారణం, తండ్రి మీద అగౌరవం కాదు. కాలగర్భంలో ఇరవయ్యేళ్ళ యువకుడే కలిసిపోతే, అరవై ఏళ్ళు నిండిన వృద్ధుడు కలిసిపోవడములో క్రొత్త ఏముంది? అదీ కాక ఒకనాడు ద్రవించిన గుండె మళ్ళీ ద్రవించదు.

లోకము ముదుసలి మరణాన్ని సహజముగా చూడ లేదు. అవిర్భాగ కాలమహిమ అంది. అతడి దురదృష్ట ముంది.

× × ×

అనుకున్నంతా అయింది. లోకము గ్రుడ్డిదన్న సంగతి మరోమాటు స్థిరపడింది. సంఘపు ఇనప గుండె మళ్ళీ బయటపడింది. మానవులకు కళ్ళు బుద్ధి మళ్ళా కంపు కొట్టింది.

పద్దెనిమిదేళ్ళ అమ్మాయి తనకు సంబంధమూ లేని ఒక యువకుని ఇంట ఉండంటే మానవుల సంకుచిత హృదయాలు సంశయిస్తాయి. అది సహజము. అయితే, లోకములో ఆ యీడు పిల్లలున్న తండ్రులు గానీ, ఆ యీడు మనవలున్న తాతలు గానీ, ముందుకు రారే! ఆమె కూడా వారిలాటి జీవేగా! వారు పోషించరు. ఇతరులు పోషిస్తే సహించరు. ఇదా లోక సమాజం, మానవత్వమూను?

అతడు బయట కాలు పెడితే అందరూ వేలెత్తి చూపించేవారే.

'అనుకోనండీ, వాడే స్నేహితుడు చచ్చిపోతే అతని భార్యని ఇంట్లో ఉంచుకున్నాడు.'

'మన రామం భార్య లేదండీ...దాన్ని దయ(?)తో పోషిస్తున్నాడు, ఏమయిపోతుందో పాపం!'

ఈ విధముగా సంఘములో మొనగాళ్ళనిపించుకునే పెద్దమనుషులంతా మొదలుపెట్టారు. ఇంక అమ్మ లక్కలు సరేసరి.

మొదట ఇంటి దగ్గిర ముసలి తల్లి కొడుకును చూచి విచారించేది. 'నాయనా! సంఘములో ఉన్నప్పుడు దాన్ని అనుసరించాలిరా! లేకపోతే ఏ అడవులకో పోవాలి. నూరేళ్ళు జీవించవలసిన నీకు దానితో విరోధము తగదురా' అనేది. కానీ, ఆ ముసలితనంలో



శ్రీ విఠల్ ప్రొడక్షన్స్ & కో వారి "అగ్గిభరాటా" చిత్రంలో ఒక దృశ్యం.

తనకు ఎక్కడలేని సౌఖ్యాన్ని ఇస్తోన్న ఆమె అవనిత శీర్షమును చూడగానే...ఆమె సౌశీల్యాన్ని తెలుసుకోగానే, ఆమె చల్లబడింది.

× × ×

కాలం గిర్రున తిరిగింది. ఇప్పుడు ఆమెకు తెలుగూ, ఇంగ్లీషూ రెండింటిలోనూ కొంత పాండిత్యం వచ్చింది. చిత్రలేఖనమూ, కవిత్వమూ రెండింటిలోనూ అందె వేసిన చేయి. ఇదంతా అతడి ప్రభావమే! ఈమె చిత్రాలూ, కవిత్వమూ రెండూ గూడా చాలా పేరు సంపాదించుకున్నాయి. కానీ సంఘము వీరిపాలిటి రాచపుండులాగ తయారయింది. వీరి ప్రతీ చేష్టనూ విమర్శించ మొదలిడింది. ఆమె ఏ మహిళామండలికో వెడితే అమ్మలక్కలు ముక్కున వేలేసుకుని 'చూడే! ఎలా వెడుతుందోను...బజార్ల వెంట! దీనికి షికార్లు కూడానా? ఛీ! సిగ్గు లేకపోతే సరి' అని వీధి అరుగుమీద కూర్చుని తీరుబాటుగా మొదలుపెట్టేవారు. కాలం గడిచిన కొదీ ఆమె భర్త పోవడానికి కారణము వీరిద్దరే అనడము మొదలుపెట్టారు.

కాలం కడుపు చాల పెద్దది. ఎన్ని ఘోరాలయినా అందులో దాగుతాయి, అందులోంచి పుడతాయి. దేన్నీ లెక్కచేయక దులుపుకతిరిగే ఆ యువక హృదయానికి కూడా బాధ కలిగించే విధంగా ప్రవర్తించేది ఆ సంఘము కాలం తిరిగేకొద్దీ.

ఒకనాడు ఒక పెద్దమనిషి సలహాదారులాగ వచ్చి మాటల సందర్భంలో ఆమెను పెండ్లి చేసుకోమనీ, అందుకు తను సహాయం చేస్తాననీ చెప్పాడు. దేనికోసమూ జడియవద్దన్నాడు.

అతడి కళ్ళు ఎరుపెక్కాయి. పెదవులు వొణికాయి జవాబుగా చంపపెట్టు పెట్టి ఆ అరుగుమీదనించి గెంటాడు—ఆ చెలామణీ పెద్దమనిషిని. ఆ విష భుజంగము అవమానముతో కదలిపోయింది ఎచ్చటికో?

అతడు ఎంత జాగ్రత్తగా వున్నా ఆమెకీ విషయం




తెలియనే, తెలిసింది. ఆమె సంఘానికి జడియలేదు. కానీ భ్రాతృసమానుడయిన అతని జీవితములో అనవసరముగా చిచ్చు కల్పించానే అని బాధపడింది. ఇప్పుడు ఏమనుకొని ఏమి లాభము ?

'నా అన్న అతడు...నన్ను చూడడము కోసము, నన్ను రక్షించడం కోసము సంఘాన్నీ, అతని తండ్రినీ ఎదిరించాడు. నా సౌఖ్యం కోసం అతడు పెండ్లి మానుకున్నాడు. నాకోసం అతడు ప్రాణం కూడా త్యాగం చేస్తాడు. సంఘం అతడి హృదయాన్ని పీల్చి పిప్పి చేస్తోంది. ఇప్పటికే అతడు తన సర్వము త్యాగం చేశాడు. ఇంక నేను అతన్ని నాకోసం త్యాగంచెయ్యనివ్వకూడదు. నాకోసం అతడు నాశనమవకూడదు. నేను నా అన్నపాటి, త్యాగం చెయ్యలేనూ? ఈ విధముగా ఆమె ఒక నిశ్చయానికి వచ్చింది.

సంఘం ఎంత బలిష్టమయినదీ! మరి సుఖం దానికి కన్నెర్ర! దానికి హృదయముందా?

ఆమెగతికి జీవితలిస్తున్నట్టు దిక్కులన్నీ తెలతెల్ల బోయాయి. ఫక్కునుండి వేచిన అతడికి ఉత్తరమిలా చెప్పి కన్నీరు కార్చింది.

అన్నయ్యా!

నమస్కారము, నీసోదరి కొరకు నువ్వు జీవితాన్ని త్యాగం చేశావు, నీలాంటివాళ్లే సంఘానికి ఆదర్శ ప్రియులు నీ కొరకెందరో ఆత్రుతలు ఎదురు చూస్తున్నారు...నువ్వు నా కొరకు నాశనమవకు...

నన్ను క్షమించు,

నీ సోదరి.'

ఇది చూచి అతడూ, తల్లీ విచారించారు. ఏమి లాభం ?


ఇప్పటికి కూడా సంఘం వాళ్ళయందు దయతల్చలేదు. వారిపైన పగ ఇంకా మండుతోనే వుంది దానికి. వారిని సర్వనాశనం చేస్తే కానీ అది వూరుకోదు. ఇప్పుడు వాళ్ళ మధ్య ఏదో పేచీ వచ్చిందనీ అదే వాళ్లు విడిపోవడానికి కారణమనీ అనడం మొదలుపెట్టింది అది.

ఇలాంటి సంఘమంటే అతనికి ద్వేషమూ, అసహ్యమూ కలగడంలో తప్పేమిటి? ఆ యువక హృదయం తనకు దూరముగా తరిమిన తన చెల్లెలికోసం తపించ మొదలుపెట్టింది.

ఈ స్థితిలో కొడుకుని చూచిన ఆ ముసలితల్లి గుండె పగిలింది. ఆమె ఏ లోకానికి పోయిందో...

అసలే విచారతప్త హృదయం అతనిది. దీనికితోడు తన తల్లి కూడా, తన చెల్లెలితోబాటు ఎక్కడికో పోవడముతో అతనికి ఈ సంఘముతోనూ, లోకముతోనూ సంబంధం వదలిపోయింది.

ఆ యువక హృదయమూ పోయింది. ఈ తుచ్ఛ సంఘాన్ని వదలి ఎక్కడికో ? ఎందుకో ??



రణో. అదీగాక నీ స్నేహితుడు పోయాక మిగతా వాళ్లతో నీకేమి పని?' అన్నాడు తండ్రి.

అతడి యువక హృదయము కుమిలిపోయింది. స్నేహ ధర్మా లేవేవో ఏకరువు పెట్టాడు. ఆమెకి సహాయము చెయ్యకపోతే నేను రామూ స్నేహితుడిని ఎలా అవుతానని అడిగాడు. నేను అంత కృతఘ్నుడిగా వుండలే నన్నాడు.

కానీ అతడి ప్రేమాభిమానాలు అతడి తండ్రికి ఏమి తెలుసు. అతడే ఆ పరిస్థితిలో ఉంటే ఏమి చేసేవాడో? ఏమి చేస్తే ఎందుకు...ఇప్పుడు మనకి! కుములుతూ ఉన్న హృదయానికి యుక్తాయుక్త విచక్షణ నశిస్తుంది. అతడు తండ్రిని 'నీవు ఆ స్థితిలో నీ స్నేహితుల భార్యాపిల్లలకి సహాయము చెయ్యాలని చూడవా?' అని అడిగాడు.

'సంఘము నిన్నూ నన్నూ నిలవనివ్వదు నాయనా! లేనిపేరు పెట్టి ప్రాణము తీస్తుంది. దానికి లొంగక పోతే బ్రతకలేము' అన్న ముసలితండ్రికి జవాబుగా, 'అంత నీచపు సంఘానికి మనలాంటి వాళ్లు లొంగ కూడదు. పెధవ సంఘం కల్పించినంత మాత్రాన చెడిపోతామా...! యుక్తాయుక్త పరిజ్ఞానము లేని సంఘం ఏమైనా అంటుంది! తోటి సోదరినే అనుమానిస్తుంది. సంఘానికి కళ్ళు లేవు. గుడ్డిది' సంఘం. శస్త్ర చికిత్స చేసి దానికి కళ్లు తెప్పించాలి...ఈ విధముగా ఏవేవో అన్నాడు.

అవును. వేడి నెత్తుటి యువక హృదయము సంఘాన్ని మార్చాలనీ, బాగు చెయ్యాలనీ అనుకోవడములో వింత ఏముంది ?

కానీ సంఘములో ఎన్నాళ్ళ నుండో ఉంటున్న ముసలి గుండెకు సంఘము లోతు పాతులు తెలుసు. తాను సంఘాన్ని మార్చాలనుకోవడం కొండ మీద కోప మొచ్చిన గొర్రె కొండకి తన తల ఢీ కొట్టిన విధముగా వుంటుందని తెల్సు. అందుకనే సంఘాన్ని నిందించ వద్దనీ, ఏటికి ఎదురీదవద్దనీ కొడుక్కి చెప్పాడు.

ఏమయినా, అంతదాకా జవదాటని యువక హృదయము ఆ నాడు తండ్రి మాట జవదాటింది. ముసలి గుండె చెప్పలేక వూరుకుంది.

నాడు వచ్చిన ఆమె చుట్టాలు పక్కాలు వెళ్లిపోయిన తరువాత...ఆమె ఒంటరిగా గాలికి వదిలివేయబడిన తరువాత...అతడు ఆమె యింటికి వెళ్ళేడు.

రచన :
శ్రీ. నందివాడదుర్గాప్రసాద్.

ఆమె దుఃఖము ఉప్పొంగింది. అతడు తన కళ్లను రుమాలుతో తుడుచుకొన్నాడు. లేకపోతే ఆమెను ఏమని ఓదారుస్తాడు ?

అప్పటికి మిగిలిన డబ్బు కాస్తా చుట్టాలు ఖర్చుచేసి వాళ్ళదారిని వెళ్ళిపోయారు. అతడికీ సంగతి క్రొత్త కాదు. లోకం పోకడ అతనికి ఇప్పటికే చాలా తెలిసింది. అతడు ఆమెని తన ఇంటికి వచ్చి ఉండమన్నాడు. 'నా స్వంత సోదరిలా చూసుకుంటానమ్మా! చనిపోయిన వాళ్లతో చనిపోలేము గదా? నీ కేలోటూ ఉండదు...రా అమ్మా—' అతడి మాటలు వింటూన్న ఆమెలో ఏవేవో భావాలు కదిలాయి.

'నేను ఈ లోకంలో ఏకాకిని. చుట్టాలు నాకేవీ చూడరు. నేను బ్రతికినా, చచ్చినా ఒక్కటే. రేపటి నుండి నా గతేమిటి? ముష్టేనా –' ఆమె ఆలోచనలకు అడ్డు కట్టబడింది. అంతలో అతని హృదయపూర్వ కాహ్వానం ఆమెకు సంతృప్తి కలిగించింది. 'ఇతడు నా భర్త స్నేహితుడు. నాకన్నలాంటివాడు. ఇంతకంటేమి కావాలి?' ఆమె కిది 'పడవలలో కొట్టుకుపోయిన జీవికి చెట్టు తగిలినట్లుంది.' కాని ఆమె సంఘంలో ఉంది! అది ఏమంటుందో? ఈ భయం ఆమెకు లేక



ఆత్మ ఆర్ట్సు వారి "చిలకా–గోరింకా" చిత్రంలో రాజాగా–కృష్ణంరాజు.

పోలేదు. కానీ ఈ పరిస్థితులలో ఆమె ఏం చేస్తుంది? ఆమే కాదు ఆ పరిస్థితులలో ఎవరైనా అంతే. అందుకనే అతని ఆహ్వానాన్ని ఆమె అంగీకరించింది.

× × ×

ముసలి తండ్రి గతించడముతో అతని జీవితములో క్రొత్త అధ్యాయము ప్రారంభమయింది. అయితే, తన తండ్రి చనిపోయినప్పుడు ఇదివరకులాగ అతని దుఃఖము రాలేదు. కారణం తండ్రి మీద అగౌరవం కాదు. కాలగర్భంలో ఇరవయ్యేళ్ళ యువకుడే కలిసిపోతే, అరవై ఏళ్ళు నిండిన వృద్ధుడు కలిసిపోవడములో క్రొత్త ఏముంది? అదీ కాక ఒకనాడు ద్రవించిన గుండె మళ్ళీ ద్రవించదు.

లోకము ముదుసలి మరణాన్ని సహజముగా చూడలేదు. ఆవిర్భాగ కాలమహిమ అంది. అతడి దురదృష్టమంది.

× × ×

అనుకున్నంతా అయింది. లోకము గ్రుడ్డిదన్న సంగతి మరోమాటు స్థిరపడింది. సంఘపు ఇనప గుండె మళ్ళీ బయటపడింది. మానవులకు కళ్ళు బుద్ధి మళ్ళా కంపు కొట్టింది.

పద్దెనిమిదేళ్ళ అమ్మాయి తనకు సంబంధమూ లేని ఒక యువకుని ఇంట ఉండంటే మానవుల సంకుచిత హృదయాలు సంశయిస్తాయి. అది సహజము. అయితే, లోకములో ఆ యీడు పిల్లలున్న తండ్రులు గానీ, ఆ యీడు మనవలున్న తాతలు గానీ, ముందుకు రారే! ఆమె కూడా వారిలాటి జీవేగా! వారు పోషించరు. ఇతరులు పోషిస్తే సహించరు. ఇదా లోక సహజం, మానవత్వమూను?

అతడు బయట కాలు పెడితే అందరూ వేలెత్తి చూపించేవారే.

'అడుగోనండీ, వాడే స్నేహితుడు చచ్చిపోతే అతని భార్యని ఇంట్లో ఉంచుకున్నాడు.'

'మన రామం భార్య లేదండీ... దాన్ని దయ(?)తో పోషిస్తున్నాడు, ఏమయిపోతుందో పాపం!'

ఈ విధముగా సంఘములో మొనగాళ్ళనిపించుకునే పెద్దమనుషులంతా మొదలుపెట్టారు. ఇంక అమ్మలక్కలు సరేసరి.

మొదట ఇంటి దగ్గిర ముసలి తల్లి కొడుకును చూచి విచారించేది. 'నాయనా! సంఘములో ఉన్నప్పుడు దాన్ని అనుసరించాలిరా! లేకపోతే ఏ అడవులకో పోవాలి. నూరేళ్ళు జీవించవలసిన నీకు దానితో విరోధము తగదురా' అనేది. కానీ, ఆ ముసలితనంలో



శ్రీ విఠల్ ప్రొడక్షన్స్ & కో వారి "అగ్గిభరాటా" చిత్రంలో ఒక దృశ్యం.

తనకు ఎక్కడలేని సౌఖ్యాన్ని ఇస్తోన్న ఆమె అవనిత శీర్షమును చూడగానే... ఆమె సౌశీల్యాన్ని తెలుసుకోగానే, ఆమె చల్లబడింది.

× × ×

కాలం గిర్రున తిరిగింది. ఇప్పుడు ఆమెకు తెలుగూ, ఇంగ్లీషూ రెండింటిలోనూ కొంత పాండిత్యం వచ్చింది. చిత్రలేఖనమూ, కవిత్వమూ రెండింటిలోనూ అందె వేసిన చేయి. ఇదంతా అతడి ప్రభావమే! ఈమె చిత్రాలూ, కవిత్వమూ రెండూ గూడా చాలా పేరు సంపాదించుకున్నాయి. కానీ సంఘము వీరిపాలిటి రాచపుండులాగ తయారయింది. వీరి ప్రతీ చేష్టనూ విమర్శించ మొదలిడింది. ఆమె ఏ మహిళామండలికో వెడితే అమ్మలక్కలు ముక్కున వేలేసుకుని 'చూడే! ఎలా వెడుతుందోను... బజార్ల వెంట! దీనికి షికార్లు కూడానా? ఛీ! సిగ్గు లేకపోతే సరి' అని వీధి అరుగుమీద కూర్చుని తీరుబాటుగా మొదలుపెట్టేవారు. కాలం గడిచిన కొద్దీ ఆమె భర్త పోవడానికి కారణము వీరిద్దరే అనడము మొదలుపెట్టారు.

కాలం కడుపు చాల పెద్దది. ఎన్ని ఘోరాలయినా అందులో దాగుతాయి, అందులోంచి పుడతాయి. దేన్నీ లెక్కచేయక దులుపుకతిరిగే ఆ యువక హృదయానికి కూడా బాధ కలిగించే విధంగా ప్రవర్తించేది ఆ సంఘము కాలం తిరిగేకొద్దీ.

ఒకనాడు ఒక పెద్దమనిషి సలహాదారులాగ వచ్చి మాటల సందర్భంలో ఆమెను పెండ్లి చేసుకోమనీ, అందుకు తను సహాయం చేస్తాననీ చెప్పాడు. దేనికోసమూ జడియవద్దన్నాడు.

అతడి కళ్ళు ఎరుపెక్కాయి. పెదవులు వొణికాయి. జవాబుగా చంపపెట్టు పెట్టి ఆ అరుగుమీదనించి గెంటాడు — ఆ చెలామణీ పెద్దమనిషిని. ఆ విష భుజంగము అవమానముతో కదలిపోయింది ఎచ్చటికో?

అతడు ఎంత జాగ్రత్తగా వున్నా ఆమెకీ విషయం



తెలియునే తెలిసింది. ఆమె సంఘానికి జడియలేదు. కానీ భ్రాతృసమానుడయిన అతని జీవితములో అనవసరముగా చిచ్చు కల్పించానే అని బాధపడింది. ఇప్పుడు ఏమనుకొని ఏమి లాభము ?

'నా అన్న అతడు...నన్ను చూడడము కోసము, నన్ను రక్షించడం కోసము సంఘాన్ని, అతని తండ్రినీ ఎదిరించాడు. నా సౌఖ్యం కోసం అతడు పెండ్లి మానుకున్నాడు. నాకోసం అతడు ప్రాణం కూడా త్యాగం చేస్తాడు. సంఘం అతడి హృదయాన్ని పీల్చి పిప్పి చేస్తోంది. ఇప్పటికే అతడు తన సర్వము త్యాగం చేశాడు. ఇంక నేను అతన్ని నాకోసం త్యాగంచెయ్యనివ్వకూడదు. నాకోసం అతడు నాశనమవకూడదు. నేను నా అన్నపాటి త్యాగం చెయ్యలేనూ? ఈ విధముగా ఆమె ఒక నిశ్చయానికి వచ్చింది.

సంఘం ఎంత బలిష్టమయినదీ! మరి సుఖం దానికి కన్నెర్ర! దానికి గుండెవుందా?

ఆమెగతికి జీవితలిస్తున్నట్టు దిక్కులన్నీ తెలతెల్లబోయాయి. ఫక్కనుండి వేచిన అతడికి ఉత్తరమిలా చెప్పి కన్నీరు కార్చింది.

అన్నయ్యా!

నమస్కారము, నీసోదరి కొరకు నువ్వు జీవితాన్ని త్యాగం చేశావు, నీలాంటివాళ్లే సంఘానికి ఆదర్శప్రియులు నీ కొరకెందరో ఆర్తులు ఎదురు చూస్తున్నారు...నువ్వు నా కొరకు నాశనమవకు...

నన్ను క్షమించు,

నీ సోదరి.'

ఇది చూచి అతడూ, తల్లీ విచారించారు. ఏమి లాభం ?

ఇప్పటికి కూడా సంఘం వాళ్ళయందు దయతల్చలేదు. వారిపైన పగ ఇంకా మండుతోనే వుంది దానికి. వారిని సర్వనాశనం చేస్తే కానీ అది వూరుకోదు. ఇప్పుడు వాళ్ళ మధ్య ఏదో పేచీ వచ్చిందనీ అదే వాళ్లు విడిపోవడానికి కారణమనీ అనడం మొదలుపెట్టింది అది.

ఇలాంటి సంఘమంటే అతనికి ద్వేషమూ, అసహ్యమూ కలగడంలో తప్పేమిటి? ఆ యువక హృదయం తనకు దూరముగా తరిమిన తన చెల్లెలికోసం తపించ మొదలుపెట్టింది.

ఈ స్థితిలో కొడుకుని చూచిన ఆ ముసలితల్లి గుండె పగిలింది. ఆమె ఏ లోకానికి పోయిందో...

అసలే విచారతప్త హృదయం అతనిది. దీనికితోడు తన తల్లి కూడా, తన చెల్లెలితోబాటు ఎక్కడికో పోవడముతో అతనికి ఈ సంఘముతోనూ, లోకముతోనూ సంబంధం వదలిపోయింది.

ఆ యువక హృదయమూ పోయింది. ఈ తుచ్ఛ సంఘాన్ని వదలి ఎక్కడికో ? ఎందుకో ??

